# Guest lecture

on 28-NOV-2014

Topic : Sexual harassment on women.

The Women Empowerment cell of N.M.G.D.C Jogipet in association with "Bhagat singh youth association" Jogipet arranged this programme in seminar hall of our college. The Resource person of this programme is Sandhya, pragathishee women association' state president. She expressed her views, on how the women are facing the various problems now a days like Acid attacks, dowry cases, rape cases unexpected physical attacks etc. The lady lectures & girl students actively involved in the programme.

[signature]
WEC convener.

[signature]
Principal

Scanned by CamScanner

# అశ్లీలత, హింస సన్నివేశాలపై సెన్సార్ లేదా?

## ప్రగతిశీల మహిళా సంఘం




మాట్లాడుతున్న సంధ్య

**జోగిపేట టౌన్, న్యూస్‌టుడే:** టీవీలు, సినిమాలలో మద్యపానం, ధూమపానం సన్నివేశాలు వచ్చినప్పుడు హానికరం, నిషేధం వంటి హెచ్చరికలు ఇస్తున్నట్టుగా.. మహిళలపై వరకట్నం వేధింపులు, అత్యాచారం, హత్య, అశ్లీలత సన్నివేశాలు వచ్చినప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సంధ్య ప్రశ్నించారు. అశ్లీలత, హింసా ప్రవృత్తి ఉన్న సినిమాలను సెన్సార్ బోర్డు కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. అమ్మాయిలపై పెరిగిపోతున్న దాడులు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. శుక్రవారం జోగిపేటలోని నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల సమావేశ మందిరంలో 'లైంగిక వేధింపులు'పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. స్త్రీని పూజించే సంస్కృతి ఉన్న మన దేశంలోనే లైంగిక, ఆమ్లదాడులు, అత్యాచారాలు వంటివీ ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అమ్మాయిలపై ప్రేమోన్మాదుల ఆగడాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. అరకోటి మంది మహిళలు వేశ్యాగృహాల్లో మగ్గుతున్నారని ఓ సర్వేలో వెల్లడైందన్నారు. ఇలాంటి అఘాయిత్యాలు, వాస్తవాలు చూస్తుంటే రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు లేనట్లుగానే తోస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయిలకు ఎక్కడ ఏ విధమైన ఇబ్బందులున్నా ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సంధ్య కోరారు. భగత్‌సింగ్ యువజన సంఘం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ నాగరాణి, కేవీ రావు, కళాశాల మహిళా సాధికారత సెల్ సభ్యులు శ్రీదేవి, మల్లిక, జ్యోతిర్మయి, అధ్యాపకులు ఆకుల వెంకటేశం, మల్లయ్య, శ్రీలత, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Scanned by CamScanner